## Jagadguru Vani - అనుగ్రహ భాషణం

### వాక్శుద్ధి కలిగి వుండాలని శాస్త్రాలు నొక్కి వక్కాణిస్తాయి




శాస్త్రాలు మానవునికి తన విశ్లేషణాత్మక శక్తితో గ్రహించలేని అనేక సూక్ష్మ విషయాలను బోధిస్తాయి. ఈ విషయాలు కొందరికి సాధారణంగా కూడా అనిపించవచ్చు. అయితే, తొందరపాటులో మనిషి కొన్ని విషయాలను విస్మరించే అవకాశం ఉంది.

ఉదాహరణకు, ఒక వ్యక్తికి కోపం వచ్చినప్పుడు లేదా ఏదైనా బాధాకరమైన సంఘటన జరిగినప్పుడు, అతను తప్పనిసరిగా ఇతరులను నిందిస్తాడు. అతను కఠినమైన దూషణలను కూడా చేస్తాడు. తరువాత, అతను శాంతించినప్పుడు, అతను తన ఆగ్రహాన్ని నియంత్రించుకోవలసిందని మరియు తన భాషలో మరింత మితంగా ఉండవలసిందని గ్రహిస్తాడు.

(The 691st Aradhana Mahotsava of the 10th Acharya of the Peetham, Jagadguru Sri Vidyatirtha Mahaswamiji was observed reverentially on November 8, 2024 @ Sringeri.Jagadguru Shankaracharya Sri Sri Bharati Tirtha Mahasannidhanam performed the Aradhana Pooja at noon in the sanctum sanctorum of the magnificent Sri Vidyashankara temple built over the Athishtana location of the 10th Acharya.)

అయితే, అంతకు ముందే, ఎదుటి వ్యక్తి యొక్క మనస్సు విరిగిపోతుంది. కఠినమైన మాటల ద్వారా గాయపడిన అతను రోజంతా మరియు రాత్రంతా దుఃఖకరమైన రీతిలో ఉంటాడు. ఆ దుఃఖం అతని హృదయంలో కూడా లోతుగా ముద్రించబడుతుంది. కాబట్టి ఇక్కడ ఎవ్వరూ పదునైన మాటలతో ఇతరులను బాధించకూడదు.

**వాక్సాయకా వదనాన్నిష్పతంతి యైరాహతః శోచంతి రాత్ర్యహాని .**
**పరస్య నామర్మసు తే పతంతి తాన్ పండితో నావసృజేత పరేభ్యః..**


అందుకే మానవుడు ఎల్లప్పుడూ వాక్శుద్ధి (మాట యొక్క పవిత్రత) కలిగి ఉండాలని శాస్త్రాలు నొక్కి చెబుతాయి. నిజానికి, బాణం వల్ల కలిగిన గాయం త్వరగా నయమవుతుంది; అడవిలో గొడ్డలితో నరికిన చెట్టు కూడా తిరిగి మొలకెత్తుతుంది, కానీ కఠినమైన మాటలతో గాయపడిన హృదయం నయం కాదు.

**రోహతే సాయకైర్విద్ధం వనం పరశునా హతం . వాచా దురుక్తం బీభత్సం న సంరోహతి వాక్షతం ||**

ఇది స్పష్టంగా అర్థం చేసుకుని ఎవరినీ ఏ విధంగానూ బాధించకుండా ఉండాలని అందరినీ ఆశీర్వదిస్తున్నాము.


**జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి**
**శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.**

We submit our efforts at the Lotus feet of Jagadguru Śankarācārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Srī Bhāratī Tīrtha Mahāswāmiji and Jagadguru Śankarācārya His Holiness Sannidhānam Śrī Śrī Śrī Vidhuśekhara Bhāratī Mahāswāmiji



# Voice of Jagadguru

advaitam paramanandam — an e-magazine on advaita



## నమామి భగవత్పాదం - 13వ అధ్యాయము - హస్తామలక రాక





ఆచార్యుల వారు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తూ గోకర్ణ, హరి శంకర (ప్రస్తుత హరిహర్, ఇక్కడ శివ మరియు విష్ణువుల సంయుక్త రూపాన్ని స్తుతిస్తూ పదకొండు శ్లోకాలను ఆలపించారు), అలాగే మూకాంబిక వంటి పవిత్ర స్థలాలను సందర్శించారు. మూకాంబిక గొప్ప ఆధ్యాత్మిక శక్తి కలిగిన దేవాలయం, అక్కడ ఆయన చాలా రోజులు దేవిని ఆరాధిస్తూ గడిపారు.


ఒకరోజు ఆయన శ్రీ బలి అనే గ్రామానికి వెళ్లారు, ఆ గ్రామంలో ధర్మాన్ని ఆచరించేవారు చాలా మంది ఉన్నారు. అక్కడ ప్రభాకర అనే బ్రాహ్మణుడు ఒక చిన్న కుమారుడితో ఆచార్యుల వారి వద్దకు వచ్చాడు. ఆచార్యుల వారికి నమస్కరించి, తన ఏడేళ్ల కుమారుడు బుద్ధిహీనుడిలా ప్రవర్తిస్తున్నాడని, అతని మనస్సు అభివృద్ధి చెందని విధంగా ఉందని విన్నవించాడు. వాడు ఇతర పిల్లలతో ఆడుకోడు, ఎవరైనా కొట్టినా కోపం తెచ్చుకోడు, కొన్నిసార్లు ఆహారం గురించి కూడా పట్టించుకోడు. వాడు అక్షరాలు కూడా నేర్చుకోలేదు. తన జీవితంలోని తొలి దశ వృథా అయిపోయిందని వాపోయాడు.

నివురుగప్పిన నిప్పువలె ప్రకాశవంతంగా ఉన్న బాలుడిని శంకరుని ముందు సాష్టాంగపడమని బ్రాహ్మణుడు చెప్పగా, ఆ బాలుడు ఆ స్థితిలోనే ఉండిపోయాడు. శంకరాచార్యులు అతడిని పైకి లేపి, 'నీవెవరు? జడ పదార్థం వలె ఎందుకు ప్రవర్తిస్తున్నావు?' అని ప్రశ్నించారు. ఆ బాలుడు ఆధ్యాత్మిక స్వరూపాన్ని వివరిస్తూ పన్నెండు శ్లోకాలలో సమాధానమిచ్చాడు.

ఈ శ్లోకాలు హస్తామలకీయం పేరుతో ప్రసిద్ధి చెందాయి. అతనికి ఆత్మజ్ఞానం అరచేతిలోని ఉసిరికాయంత తేలికగా ఉంది. శంకరుడు బ్రాహ్మణుడితో, ఆ బాలుడు తన పూర్వజన్మ సుకృతం వల్ల ఆత్మ యొక్క సత్యాన్ని తెలుసుకున్నాడని, భౌతిక వస్తువులపై అతనికి ఎలాంటి అనుబంధం లేదని, శరీరంతో 'నేను' అనే భావన లేదని, అతడు బ్రాహ్మణుడితో ఉండకుండా తన శిష్యుడిగా తనను అనుసరించడం మంచిదని చెప్పాడు. శంకరుడు అతడిని మూడవ ముఖ్యమైన శిష్యుడిగా హస్తామలకునిగా తనతో తీసుకువెళ్ళాడు.    తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ

"Namami Bhagavatpadam' - **Source: Sri Madhaviya Shankara Digvijayam by Sri Vidyaranya**







## ||आत्मबोध:|| ||ātmabodha:|| తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

**आत्मन्येवाखिलं दृश्यं प्रविलाप्य धिया सुधीः ।**
**भावयेदेकमात्मानं निर्मलाकाशवत्सदा ॥ ३९॥**
**ఆత్మన్యేవాఖిలం దృశ్యం ప్రవిలాప్య ధియా సుధీః .**
**భావయేదేకమాత్మానం నిర్మలాకాశవత్సదా .. 39..**

వివేకవంతుడు ఈ సర్వ ప్రపంచాన్ని ఆత్మలో లయం చేసి, ఆత్మగా ధ్యానం చేస్తాడు. నిర్మలాకాశంలా అది సదా శుద్ధమైనది.

**रूपवर्णादिकं सर्वं विहाय परमार्थवित् ।**
**परिपूर्णचिदानन्दस्वरूपेणावतिष्ठते ॥ ४०॥**
**రూపవర్ణాదికం సర్వం విహాయ పరమార్థవిత్ .**
**పరిపూర్ణచిదానందస్వరూపేణావతిష్ఠతే .. 40..**

పరమాత్మను తెలిసిన వాడు నామ రూపాత్మకమైన దృశ్య ప్రపంచాన్ని విడిచిపెట్టి, పరిపూర్ణ చిదానంద స్వరూపమైన ఆత్మగా మిగిలిపోతాడు.




**ज्ञातृज्ञानज्ञेयभेदः परे नात्मनि विद्यते ।**
**चिदानन्दैकरूपत्वा-दीप्यते स्वयमेव हि ॥ ४१ ॥**
**జ్ఞాతృజ్ఞానజ్ఞేయభేదః పరే నాత్మని విద్యతే .**
**చిదానందైకరూపత్వా-దీప్యతే స్వయమేవ హి .. 41 ..**

"తెలియువాడు", "తెలియదగినది" మరియు "జ్ఞానము" వంటి భేదాలు ఆత్మ లో లేవు. ఆత్మ చైతన్య స్వరూపం, ఆనంద స్వరూపం అయి స్వయం ప్రకాశమైనది.

(Jagadguru shankaracharya His Holiness Sri Mahasannidhanam Sri Bharati tirtha Mahaswamigal's TIRUCHENDUR: MAY 4-5, 2012 Vijaya Yatra).

(Will continue….)


Our mail ID : info@voiceofjagadguru.com

## Aparokṣānubhūti అపరోక్షానుభూతి

**लिङ्गं चानेकसंयुक्तं चलं दृश्यं विकारि च ।**
**अव्यापकमसद्रूपं तत्कथं स्यात्पुमानयम् ॥ ३९ ॥**

**లింగం చానేకసంయుక్తం చలం దృశ్యం వికారి చ .**
**అవ్యాపకమసద్రూపం తత్కథం స్యాత్పుమానయం .. 39..**



సూక్ష్మ శరీరం (లింగ శరీరం) కూడా అనేక భాగాలను కలిగి ఉంటుంది మరియు అస్థిరంగా ఉంటుంది. ఇది కూడా గ్రహించదగిన వస్తువు, పరిమితమైనది మరియు స్వభావం చేత మారునది. కాబట్టి ఇది ఆత్మ ఎలా అవుతుంది?

(March 9, 2017 at Hassan Vijaya Yatra, Jagadguru Shankaracharya His Holiness Sri Sannidhanam Sri Vidhushekhara Bharati Mahaswamigal)

**एवं देहद्वयादन्य आत्मा पुरुष ईश्वरः ।**
**सर्वात्मा सर्वरूपश्च सर्वातीतोऽहमव्ययः ॥ ४० ॥**

**ఏవం దేహద్వయాదన్య ఆత్మా పురుష ఈశ్వరః .**
**సర్వాత్మా సర్వరూపశ్చ సర్వాతీతోఽహమవ్యయః .. 40..**

**స్థూల దేహము, సూక్ష్మ దేహము రెండింటికీ భిన్నమైనదే నాశరహితమైన ఆత్మ. క్షయ, వ్యయ ములు లేని ఆ పురుషుడే భగవంతుడు. అన్ని రూపములలో, అన్నింటికీ అతీతంగా, అందరిలో ఆత్మగా వెలుగుచున్న ఆ పురుషుడే ఈశ్వరుడు.**

(Will Continue..)

Our mail ID : info@voiceofjagadguru.com

## శ్రీ గురు స్తోత్రం (గురు వందనం) - Guru Stotram




शोषणं भवसिन्धोश्च ज्ञापनं सारसम्पदः ।

गुरोः पादोदकं सम्यक् तस्मै श्रीगुरवे नमः ॥ १०॥

**శోషణం భవసింధోశ్చ జ్ఞాపణం సారసంపదః |**
**గురోః పాదోదకం సమ్యక్ తస్మై శ్రీగురవే నమః**
**|| 10 ||**

గురు పాదోదకం సంసార సాగరం నుండి విముక్తిని కలిగిస్తుంది, జ్ఞాన సంపదను తెలియజేస్తుంది, అటువంటి శ్రీ గురువుకు నమస్కారం.

न गुरोरधिकं तत्त्वं न गुरोरधिकं तपः ।

तत्त्वज्ञानात् परं नास्ति तस्मै श्रीगुरवे नमः ॥ ११॥

**న గురోరధికం తత్త్వం న గురోరధికం తపః |**
**తత్త్వజ్ఞానాత్పరం నాస్తి తస్మై శ్రీగురవే నమః**
**|| 11 ||**

గురువు కంటే గొప్ప తత్త్వం లేదు, గురువు కంటే గొప్ప తపస్సు లేదు. తత్త్వ జ్ఞానం కంటే గొప్పది లేదు, అటువంటి శ్రీ గురువుకు నమస్కారం.

मन्नाथः श्रीजगन्नाथः मद्गुरुः श्रीजगद्गुरुः ।

मदात्मा सर्वभूतात्मा तस्मै श्रीगुरवे नमः ॥ १२॥

**మన్నాథః శ్రీజగన్నాథః మద్గురుః శ్రీజగద్గురుః |**
**మదాత్మా సర్వభూతాత్మా తస్మై శ్రీగురవే నమః || 12 ||**


సర్వాంతర్యామియైన గురువుకు, నా గురువుకు, జగద్గురువుకు, నాయందలి ఆత్మకు, మరియు సమస్త ప్రాణుల యందలి ఆత్మకు నా నమస్కారములు.

తెలుగు అనువాదము: శ్రీ భాస్కరానంద నాథ

(ఇంకా వుంది)

## THE MAHIMA OF SANDHYAVANDANA

## సంధ్యావందనము యొక్క మహిమ



మన నిత్య జీవితంలో ఉపయోగించే పదాలకు ఎలా అర్థము వున్నదో, అలాగే సంధ్యావందనంలోని పదాలకు, చర్యలకు కూడా అర్థం వున్నది. సంధ్యావందనంలో మనం ఉపయోగించే పదాల యొక్క అర్థం తెలుసుకోవడం ద్వారా మనం దానిని సక్రమంగా చేయడానికి సులభమవుతుంది. మనం ఏ ఉద్దేశ్యంతో మరియు ఏ విధంగా చేస్తున్నామో అని ఒక్కసారి అర్థం చేసుకుని చేస్తే, అది మనకు ఆనందాన్ని ఇస్తుంది, ఎందుకంటే చిలక పలుకులు లాగా మనం పదే పదే పలుకుతూ ఉంటే కొంతకాలం తర్వాత మనం చేస్తున్న పనులపై ఆసక్తిని కోల్పోయి, యాంత్రికంగా ఉచ్చరిస్తూ వుంటాము.

(Jagadguru His Holiness Sri Abhinava Vidya Tirtha Mahaswamiji)

యదేవ విద్యయా కరోతి... తదేవ వీర్యవత్తరం భవతి (ఛాందోగ్యోపనిషద్ 1.1.10)

"నిజమైన జ్ఞానంతో, అర్థం తెలుసుకొని, మనం చేసే కర్మలు అన్నీ గొప్ప ఫలితాలను ఇస్తాయి" అని ఛాందోగ్య ఉపనిషత్తు చెబుతోంది.

స్థాణురయం భారహారః కిలాభూదధీత్య వేదం న విజానాతి యోఽర్థం .

యోఽర్థజ్ఞ ఇత్సకలం భద్రమశ్నుతే నాకమేతి జ్ఞానవిధూతపాప్మా || (నిరుక్త 1.18)

వేదాల అర్థం తెలియకుండా పఠించేవాడు బరువులు తూచే యంత్రం లాంటివాడు. వేదాల అర్థం తెలుసుకున్నవాడు తన పాపాల నుండి విముక్తి పొంది స్వర్గలోకానికి వెళ్తాడు. కాబట్టి మనం చేసే పనుల యొక్క అర్థం తెలుసుకోవడం ఎంత ముఖ్యమో దీని ద్వారా తెలుస్తుంది.

అయితే, మనకు ఒక పని యొక్క అర్థం తెలియకపోతే ఆ పని చేయాలా వద్దా అనే సందేహం మనకు కలుగుతుంది. దీనికి సమాధానం ఏమిటంటే, అర్థం తెలిసినా తెలియకపోయినా మనం మన కర్మలను ఆచరించాలి. అర్థం తెలుసుకోకుండా చేస్తే ఫలితం తక్కువగా ఉంటుంది, కానీ కర్మను మాత్రం విడిచిపెట్టకూడదు. కర్మను విడిచిపెడితే అది పాపానికి దారితీస్తుంది, దాని వలన పుణ్యం లేదా ప్రయోజనం లభించదు. కాబట్టి, ప్రతి ఒక్కరూ తాము రోజు చేసే కర్మల యొక్క అర్థం తెలుసుకోవడానికి ప్రయత్నించాలి.

ఏతి జీవంతమానందో నరం వర్షశతాదపి (రామాయణ 5.34.6)

Our mail ID : info@voiceofjagadguru.com

"వంద సంవత్సరాల తర్వాత కూడా జీవిస్తే శ్రేయస్సు (అపరిమితమైన ఆనందం) లభిస్తుంది" అని రామాయణం చెబుతోంది. కాబట్టి మన చర్యకు గల కారణం తెలుసుకోవడానికి ఆలస్యం అయిందని చెప్పడం కన్నా, కనీసం ఇప్పుడైనా నేర్చుకోవడం ప్రారంభించాలి అనేది మన వైఖరిగా ఉండాలి. (ఇంకా వుంది)

## శృంగేరి లేఖలు (Letters of Sringeri)

**Source: Multifaceted of a Jeevan Mukta**

ఆచార్యుల బోధనలను మనం ఎంత శ్రద్ధతో అనుసరిస్తామో, ఆచరిస్తామో అంతకంటే ఎక్కువగా మనకు వారి అపరిమితమైన ఆశీర్వాదాలు కూడా లబిస్తాయి...అని ఈ కథ మనకు తెలియజేస్తుంది.

ఒక భక్తుడు తరచూ ప్రార్థనా సమావేశాలలో వివిధ దేవతల గాయత్రీ మంత్రములను పఠించేవాడు. ఈ విషయం తెలుసుకున్న ఒకరు, సరైన దీక్ష లేకుండా ఇలాంటి మంత్రాలను పఠించకూడదు అని సలహా ఇచ్చారు. భక్తునికి అలాంటి నియమాల గురించి తెలియకపోవడంతో సందిగ్ధంలో పడ్డాడు, కానీ శాస్త్రములను చదవడంలో అపభ్రంశం దొర్లుతుందేమో అని కూడా భయపడతూ వుండేవాడు.

అతను దీని గురించి మహా స్వామి వారిని అడగాలని నిర్ణయించుకున్నప్పటికీ, అతను అనేక కారణాల వల్ల సంశయించాడు అతను ధైర్యాన్ని కూడగట్టుకోలేకపోయాడు, భయముచేత మాటలు తడబడుతూ వుంటే మాటలు కూడకట్టుకొని పెదవులతో మాట్లాడాడు. ఏదో ఒకవిధంగా తన ప్రశ్నను మహా సన్నిధానం వద్ద ఉంచే ధైర్యాన్ని కూడగట్టుకొని విన్నవించినాడు.... గురువు ద్వారా సరైన ఉపదేశం పొందిన తర్వాతే ఏదైనా మంత్రాన్ని పఠించాలని ఆచార్యుల వారు సూచించారు. తనకు దీక్షను అనుగ్రహించవలసినదిగా మహాసన్నిధానం వారిని భక్తుడు అభ్యర్థించాడు. ఆయన అభ్యర్థన అంగీకరించబడింది. కానీ కాలము నిర్ణయించబడలేదు. భక్తుడు తన తదుపరి సందర్శనలలో కృష్ణమూర్తి మామతో మాట్లాడాడు. అతను మూడు రెట్లు ఎక్కువ గాయత్రీ చేసి, ఆ తరువాత అభ్యర్థనను మళ్ళీ స్వామి వారి దగ్గర ఉంచండి అని అన్నాడు. భక్తుడు ఉత్సాహంతో ప్రారంభించాడు.

ఈలోగా, భక్తుడి భార్యకు కూడా కొన్ని ప్రశ్నలు, సందేహాలు వచ్చినాయి. మంత్ర జపం ఒక పెద్ద బాధ్యత అని ఆమె అభిప్రాయపడింది. విస్తృతంగా ప్రయాణించే తన భర్త అన్ని నిబంధనల ప్రకారం మంత్రోపదేశాన్ని చేయగలరా అనే సందేహం ఆమెకు ఉన్నది. అందువల్ల, ఆమె కృష్ణమూర్తి మామాను కూడా సంప్రదించి, ఏదైనా పొరపాటు జరగక ముందే తన సందేహాలన్నింటినీ తీర్చుకోవాలని స్పష్టం చేసింది. తన ముగింపులో, భార్యను కూడా మంత్రోపదేశం కోసం అభ్యర్థించమని కోరినారు. ఆ సాయంత్రం, భక్తుడు మరియు అతని భార్య ఇద్దరూ మంత్రోపదేశం కోసం ఆచార్యుల వారిని ప్రార్థించారు. ఉదయం 6:30 గంటలకు నరసింహ వనం వద్దకు రావాలని చెప్పారు. వారి సంక్షేమానికి, స్థితికి తగిన మంత్రాలను మహాసన్నిధానం వారు వారికి ఉపదేశించినారు... శ్రీ శివకుమార్ వారికి సంబంధిత మంత్రాల ప్రింటౌట్లను మరియు వారి సందేహాలను తీరుస్తాడు అని స్వామి వారు చెప్పినారు, తరువాత శ్రీ శివకుమార్ అలాగే చేశాడు.

కొన్నేళ్ళ తరువాత, భక్తుడు పవిత్ర పాదుకల కోసం మహాసన్నిధానం వారిని ప్రార్థన చేశాడు. చాలా మంది భక్తులు తమ ప్రార్థనలకు సమాధానమిచ్చే వరకు చాలా సంవత్సరాలు నుండి వేచి ఉన్నారని తెలుసుకున్న ఆయనకు, మంత్రాక్షతలను ప్రసాదం స్వీకరించే సమయంలో పవిత్ర పాదుకలను ఇచ్చినప్పుడు అతని ఆనందానికి హద్దులు లేవు.

Our mail ID : info@voiceofjagadguru.com

తన ప్రాణం కంటే ఎక్కువగా పవిత్ర పాదుకులను చూసుకుంటూ, భక్తుడు వాటిని ఇంటికి తీసుకువచ్చి, నిజాయితీతో క్రమం తప్పకుండా పూజ ప్రారంభించాడు.

ఈలోగా అల్వార్‌కురుచిలోని శృంగేరి మఠ నిర్వాహకుడైన శ్రీ బ్రహ్మానంద సరస్వతి స్వామి వారితో పరిచయం ఏర్పడింది, 'శేషవస్త్రం' కోసం కూడా ప్రార్థించాలని సలహా ఇచ్చాడు ఆ భక్తునికి. తరువాత శృంగేరి సందర్శనలలో, భక్తుడు సలహా ఇచ్చినట్లు ప్రార్థించాడు. ఈ ప్రార్థనకు కూడా ఆలస్యం చేయకుండా సమాధానం లభించింది. గడచిన సంవత్సరాల్లోకి భక్తుడు వెనక్కు తిరిగి ఆత్మ పరిశీలన చేసుకున్నప్పుడు, మంత్రాలను పఠించడం అనే ఒక సాధారణ ప్రశ్నవలన తనకు, తన కుటుంబానికి మహాసన్నిధానం వారి యొక్క గొప్ప కృప, అనుగ్రహము కలిగిందని గ్రహించినాడు.

శ్రీ గురో పాహిమాం...పరమ దయాళో పాహిమాం...శృంగేరి జగద్గురో పాహిమాం...శ్రీ భారతీతీర్థ మహాస్వామి పాహిమాం... శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి పాహిమాం ...సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు.
(తెలుగు అనువాదము:- శ్రీ భాస్కరానంద నాథ)

Our Website link : https://www.voiceofjagadguru.com/

Telegram Channel : https://t.me/voiceofjagadguru

Instagram Channel :

https://www.instagram.com/stories/voice_of_jagadguru_voj/3601249542534134684?igsh=MW90YW13N2c5b2hqaA==

WhatsApp Community Channel: https://chat.whatsapp.com/Ly4wlaTu8Kc3sjjEYU8KGu

YouTube Channel : https://youtube.com/@jagad-guru-channel?si=brkLFqiz8sZJ6UlI

Our mail ID : info@voiceofjagadguru.com

| Editorial Board | | |
|---|---|---|
| Sri P A Murali | Hon' Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It's Properties, Sringerī |
| Sri S N Krishnamurthy | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B. Vijaya Anand<br>——------------------------------------<br>B Srimathi Veeramani | Web Director<br>——-----------------<br>Web Asst.Director & Chief Editor | Coimbatore<br>——-------------------------------------------------------------------------------<br>Tirunelveli |
| K M Kasiviswanathan | Hon' Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |



Our mail ID : info@voiceofjagadguru.com